జేఎన్టియుహెచ్లో ఎన్సీసీ విభాగం

సంస్థాగత తనిఖీ పూర్తి

సౌకర్యాలను పరిశీలించిన కమాండింగ్ ఆఫీసర్

400 మంది విద్యార్థుల ఆసక్తి

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జేఎన్టియుహెచ్ క్యాంపస్లో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన సంస్థాగత తనిఖీ ప్రక్రియ సోమవారం జరిగింది. 4 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ గుప్తా, అసోసియేట్ ఎన్సీసీ ఆఫీసర్ ఎల్. శ్రీకాంత్ సమక్షంలో క్యాంపస్లోని సౌకర్యాలను పరిశీలించారు.ఎన్సీసీ యూనిట్లో చేరేందుకు ఇప్పటికే దాదాపు 400 మంది విద్యార్థులు ఆసక్తి చూపడం అభినందనీయమని లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో యూనీఈఎస్టీహెచ్ ప్రిన్సిపాల్ జి.వీ నరసింహ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ. రఘురామ్, ఎన్సీసీ కో-ఆర్డినేటర్ ఎల్. సైదా నాయక్ పాల్గొన్నారు.

మనం https://www.manamepaper.com/clip/162947 Hyderabad (18-11-2025)

నవభూమి

జేఎన్టీయూహెచ్లో ఎన్సీసీకి రెక్కలు

- యూనిట్ స్థాపన దిశగా తొలి అడుగు
- సంస్థాగత తనిఖీ పూర్తి.. 400 మంది విద్యార్థులు ఆసక్తి

హుడాకాంప్లెక్స్, నవభూమి ప్రతినిధి, నవంబర్ 17 : ఉన్నత విద్యా సంస్థల్లో జాతీయ భావన, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీ సీ) యూనిట్ స్థాపనకు మార్గం సుగమమైంది. దీనికి సంబంధించిన సంస్థాగత తనిఖీ ప్రక్రియ సోమవారం జేఎన్టీయూహెచ్ క్యాంపస్లో విజయవంతంగా పూర్తయింది. 4 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ గుప్తా నేతృత్వంలో ఈ తనిఖీ జరిగింది. ఆయన అసోసియేట్ ఎన్ సీ సీ ఆఫీసర్ ఎల్. శ్రీకాంత్ సమక్షంలో యూనివర్సిటీలోని సౌకర్యాలు, వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాడెట్లకు అవసరమయ్యే శిక్షణ స్థలాలు, కార్యాలయ సౌకర్యాలను లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ బృందం సమీక్షించింది. విద్యార్థుల ఉత్సాహం అభినందనీయం... జేఎన్టీయూహెచ్లో ఎన్సీసీ యూనిట్ స్థాపనపై విద్యార్థులు చూపుతున్న ఉత్సాహం ప్రశంసనీయం. ఈ యూనిట్లో భాగం కావడానికి ఇప్పటికే దాదాపు 400 మంది విద్యార్థులు తమ ఆసక్తిని వ్యక్తం చేయడం విశేషం. జాతీయ స్థాయిలో సేవ చేసేందుకు విద్యార్థులు చూపిస్తున్న ఈ ఉత్సాహాన్ని లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ గుప్తా ప్రత్యేకంగా అభినందించారు. తనిఖీ ప్రక్రియ జరుగుతున్న సమయంలో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ విద్యాలతో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నరసింహ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రఘురామ్, ఎన్సీసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్. సైదా నాయక్ లు పాల్గొన్నారు. ఎన్సీసీ యూనిట్ స్థాపనకు యూనివర్సిటీ యాజమాన్యం పూర్తి సహకారాన్ని అందిస్తుందని ఈ సందర్భంగా వారు అధికారులకు తెలియజేశారు. ఎన్సీసీ యూనిట్ ఏర్పాటు ద్వారా జేఎన్టీయూహెచ్ విద్యార్థులకు క్రమశిక్షణ, రేకతక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఒక గొప్ప వేదిక లభించినట్లవుతుందని యూనివర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

విద్యార్థులు ఎన్సీసీలో చేరాలి

మాట్లాడుతున్న కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్

బాలానగర్: విద్యార్థులు అధిక సంఖ్యలో ఎన్సీసీలో చేరాలని, అలాంటి వారిని అభినందించాలని తెలంగాణ 4 బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్ గుప్తా అన్నారు. సోమవారం జేఎన్టీయూహెచ్ క్యాంపస్లో ఎన్సీసీ యూనిట్కు సంబంధించిన తనిఖీ నిర్వహించారు. దాదాపు 400 మంది విద్యార్థులు ఇప్పటికే క్యాడెట్గా ఉండటానికి ఆసక్తి చూపుతున్నారని జేఎన్టీయూ ఎన్సీసీ కో ఆర్డినేటర్ సైదానాయక్ తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ. రఘురామ్, ఎన్సీసీ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Hans India

NCC unit proposal at JNTUH gains momentum after inspection

HANS NEWS SERVICE
HYDERABAD

THE institutional inspection process for the establishment of a National Cadet Corps (NCC) Unit at Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) was carried out on Monday at the university campus.

The inspection was led by Lt Col Ashutosh Gupta, Commanding Officer of the 4 Telangana Battalion, in the presence of Associate NCC Officer L Srikanth.

The team reviewed the facilities and infrastructure available at JNTUH to support the proposed NCC Unit.

University officials reported that nearly 400 students have already expressed interest in joining as prospective cadets, reflecting the strong enthusiasm among the student community. Lt Col Gupta appreciated the spirit and motivation of the students, noting that their keen interest would contribute to building a vibrant and disciplined NCC Unit at the university.

Senior faculty members, including Dr G V Narasimha Reddy, Principal of UCESTH, Dr A Raghuram, Vice-Principal, and Dr L Saida Naik, NCC Co-ordinator, were present during the inspection. They assured full cooperation in facilitating the establishment of the unit and emphasised the importance of NCC training in instilling discipline, leadership, and national service values among students.

Telangana's higher education model impresses Mizoram

HANS NEWS SERVICE
HYDERABAD



THE Director of Higher & Technical Education, Government of Mizoram, Siva Gopal Reddy, recently held a pivotal meeting with the Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Prof V Balakista Reddy, on Monday. The discussion was centred on gaining a comprehensive understanding of Telangana's progressive higher education reforms, its innovative institutional initiatives, and its articulated long-term strategic vision for the sector.

The TGCHE Chairman provided a detailed briefing to the visiting official, outlining a series of transformative measures currently being implemented. These initiatives encompass significant curriculum modernisation in undergraduate programmes, the introduction of the innovative communication-enhancement model known as the "English Algorithm," strengthening research through MoUs and the launch of the Telangana Journal of Higher Education, and making mandatory student internships to bolster practical exposure.

Furthermore, there are substantial reforms in academic governance and accountability, alongside the expansion of industry-aligned skill programmes to enhance graduate employability. Prof Balakista Reddy firmly emphasised that all TGCHE initiatives are underpinned by the State's resolute commitment to fostering a future-ready, skill-driven, inclusive, and globally competitive higher education ecosystem, highlighting the Council's dedication to data-driven policy design and quality assurance frameworks.

In response, Siva Gopal Reddy expressed profound appreciation for Telangana's structured and evidence-based approach to reform, stating a particular interest in the State's advancements in digital education, Centres of Excellence, and quality assurance systems. He suggested that Telangana's model could serve as an invaluable reference for reinforcing the delivery of higher education in Mizoram, and expressed interest in exploring avenues for future cooperation.

గ్లోబల్ సమ్మిట్‌లో విద్యారంగం పెట్టుబడులు

ఏఐ దూకుడుకు అనువైన విధానం

- పలు కోర్సుల నైపుణ్యాం పెంచే ఆలోచన
- ప్రభుత్వానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ నివేదిక

సాక్షి, హైదరాబాద్: ఆధునిక విద్యా విధానం వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ దిశగా తాను అవసరమైన సూచనలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వబోతున్నట్లు సోమవారం మీడియాకు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సమ్మిట్‌లో విద్యారంగంలో పెట్టుబడులు అనే అంశాన్ని చేర్చే ఉమయోగంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో తమ బ్రాంచీలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా కేంద్రాల ఏర్పాటుకు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే వీలుందన్నారు. ఇదే క్రమంలో సమర్థంగ్ కోర్సులకు వీటిని అనుసంధానం చేసి, పారిశ్రామిక అన్నీ వేపన్ వైపు తీసుకెళ్లడానికి రీసర్చ్ పెరగాల్సి ఉందన్నారు. మారుతున్న సాంకేతిక విద్యా విధానంలో ప్రభుత్వపరంగా అన్ని సమకూర్చడం కష్టమని, ప్రైవేట్ భాగస్వామ్యం కూడా ఆహ్వానించగ్గ పరిణామమని తెలిపారు. ఇంజనీరింగ్ సహా వివిధ కోర్సుల్లో నైపుణ్యాం పెంచడానికి గ్లోబల్ సమ్మిట్‌ను ఉపయోగించుకునే వలు అంశాలతో బాలకిష్టారెడ్డి ఓ నివేదికను రూపొందిస్తున్నారు. సవరికొత్త కోర్సులు డీగ్రీ, ఇంజనీరింగ్‌లో వివిధ దేశాలు సరికొత్త విధానాలను అనుసరిస్తున్నాయి. వీటిల్లో కొన్ని ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో డీగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రయత్నిస్తారు. ఉపాధి కల్పించే సంస్థలు కూడా ఇతర దేశాల కేంద్రంగానే పనిచేస్తున్నాయి. కాబట్టి అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానం మన విద్యార్థులకు అవసరం. ఇప్పటివరకూ ఇంజనీరింగ్, డిగ్రీలో కొంతమేర మాత్రమే మార్పు సాధ్యమైంది. వీటిని అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి తీసుకెళ్లే విధంగా జాతీయ విశ్వవిద్యాలయాలు మన విద్యార్థులకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఈ దిశగా ఉన్న అవకాశాలను గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడిదారుల దృష్టికి తేవాల్సిన అవసరం ఉందని బాలకిష్టారెడ్డి తన నివేదికలో పేర్కొంటున్నారు.

నాలెడ్జ్ మార్పిడి

విదేశీ విద్యార్థులు రాష్ట్రంలో ప్రవేశాలు పొందడం వల్ల నాలెడ్జ్ షేరింగ్‌కు అవకాశాలు పెరుగుతాయి. సంస్కృతి, పరిశోధన విధానాల్లో మార్పు వస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సుల్లో లాంగ్ లెర్నింగ్ మాడ్యూల్స్, డేటా సైన్స్‌లో బిగినేటా దూపకల్పన విధానాల్లో వినూత్న పోకడలకు అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ తరహా యూనివర్సిటీలను, విద్యా సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనేది బాలకిష్టారెడ్డి అభిప్రాయం. నేరుగా సంస్థలు స్థాపించడం, ప్రత్యక్ష, ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు కల్పించడం, రాష్ట్రంలో విద్యా సంస్థలతో భాగస్వామ్యం బచ్చడం చేసుకోవడం వంటి నరికొత్త విధానాలు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని ఆయన తన నివేదికలో పొందుపర్చబోతున్నట్లు తెలిపారు.

జేఎన్టీయూను సందర్శించిన ఎన్సీసీ అధికారులు

విద్యార్థులతో మాట్లాడుతున్న కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్‌గుప్తా

కూకట్‌పల్లి: ఎన్సీసీ అధికారులు సోమవారం జేఎన్టీయూను సందర్శించారు. కళాశాలలో ఎన్సీసీ యూనిట్ ఏర్పాటు విషయమై తెలంగాణ 4వ బెటాలియన్(సికింద్రాబాద్) కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అశుతోష్‌గుప్తా, అసోసియేట్ ఎన్సీసీ ఆఫీసర్ ఎల్.శ్రీకాంత్ కళాశాలలో సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఎన్సీసీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న 400మంది విద్యార్థులతో వారు మమేకమయ్యారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రఘురాం, ఎన్సీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎల్.సైదానాయక్‌తో యూనిట్ ఏర్పాటు గురించి చర్చించారు.